తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
12 జూన్ 2026
పేజీలు : 08

## పట్టణాల అభివృద్ధికి
# ప్రభుత్వ ప్రాధాన్యత





- మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయండి
- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 11 (జనం సాక్షి):వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూర్ మున్సిపల్ కమిషనర్ లతో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సమీక్ష సమావేశం నిర్వహించారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూర్ మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రజా సేవల అమలుపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పార్కులు, తాగునీటి సరఫరా తదితర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల శుభ్రత, నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.వర్షా కాలం వస్తున్నందున శానిటేషన్ పై ద్రుష్టి పెట్టాలని,ఫాగింగ్ మిషన్లు, బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, మున్సిపల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా

లోపలి పేజిలో

## ఎడ్యుకేషన్ హబ్ జిల్లా విద్యారంగ అభివృద్ధికి కీలకం

- వివిధ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

లోపలి పేజిలో

## ప్రజలకు అత్యవసర సేవలను మరింత చేరువ చేస్తాం

- రంగారెడ్డి జిల్లా అధికారి షేక్ జాన్ షాహిద్
- యాచారం సీహెచ్‌సీలో 108, 102, 1962 వాహనాల ఆకస్మిక తనిఖీ సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

2



లోపలి పేజిలో

## నేరాలను అరికట్టడంలో పోలీసుల అలసత్వం విడనాడాలి



- పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ

2

### సత్యనగర్, శాంతినగర్‌లో రూ.1.35 కోట్ల
# అభివృద్ధి పనులు

- వేగంగా డ్రైనేజీ, సీసీ రోడ్లు
- మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షణ
- వర్షాకాలం ముందు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం
- ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దాలని లక్ష్యం



**ఉప్పల్, జూన్ 11 (జనం సాక్షి):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని సత్యనగర్, శాంతినగర్ కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం రూ.1.35 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.

కాలనీల్లో ఇటీవలి పర్యటన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి, డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ప్రస్తుతం అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. నాణ్యతలో ఎలాంటి

లోపలి పేజిలో

### హిల్ కాలనీ అభివృద్ధికి..
## నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి

6

మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి




## మల్కాజిగిరి డిగ్రీ కళాశాలకు విశేష స్పందన

- దోస్త్ మొదటి రెండు దశల్లోనే భర్తీ అయిన సీట్లు
- జూన్ 15 లోపు వెబ్ ఆప్షన్లకు అవకాశం
- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు

**మల్కాజిగిరి జూన్ 11(జనంసాక్షి) :**

డిగ్రీ ఆన్లైన్ సేవల వ్యవస్థ దోస్త్ ద్వారా మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తోంది ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ మొదటి రెండు దశల కౌన్సిలింగ్‌లోనే కళాశాలలోని బీకాం, బీఏ, బీఎస్సీ కోర్సుల్లో అత్యధిక శాతం సీట్లు భర్తీ అయ్యాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ, ఓపెన్ ఇంటర్ టాస్, ఇంటర్ ఒకేషనల్ కోర్సులు ఎంఎల్టీ, బ్రిడ్జ్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు కూడా డిగ్రీ ప్రవేశాలకు పూర్తిగా అర్హులని స్పష్టం చేశారు. ఇప్పటివరకు దోస్త్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు తక్షణమే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన ఎంసెట్, నీట్ ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ పడకుండా, డిగ్రీ ప్రవేశాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కళాశాల దోస్త్ సమన్వయకర్త డాక్టర్ అడవి రాజు మాట్లాడుతూ, విద్యార్థులు జూన్ 15వ తేదీ లోపు 12090' కోడ్ కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరిని వెబ్ ఆప్షన్లలో ప్రాధాన్యతగా ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 20వ తేదీ నుండి కళాశాలను సందర్శించి, తమ ఒరిజినల్ ధృవపత్రాలను సమర్పించి అడ్మిషన్ ఖరారు చేసుకోవాలని తెలిపారు. డిగ్రీ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు జూలై మొదటి వారంలోనే తరగతులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.

# ఉప్పల్ భగాయత్‌లో అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం



**ఉప్పల్, జూన్ 11 (జనంసాక్షి) :** ఉప్పల్ భగాయత్ ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని ఓ భాగం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ప్రమాదానికి గల కారణాలు ఏమిటి, ఎంత మేర ఆస్తి నష్టం జరిగింది, ఎవరైనా గాయపడ్డారా లేదా అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం రావాల్సి ఉంది. అగ్నిప్రమాదం కారణంగా కొంతసేపు అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. సంఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు అందిన తర్వాత మరిన్ని విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా లట్టుపల్లి రమాదేవి

### నియామక పత్రం అందించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లిజూన్ 11(జనంసాక్షి):** ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన లట్టుపల్లి రమాదేవి,ని ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రకటించారు.తలకొండపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న లట్టుపల్లి రమాదేవి చురుకుగా పార్టీలో పని చేస్తుండడంతో డిసిసి నిర్ణయం మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించినట్లు తెలిపారు.అధికారం ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న రమాదేవిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మహిళా అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలను మహిళలతో పాటు ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని రమాదేవి తెలిపారు.తనను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,కి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పల్‌లో మోదీ పాలన 4399 రోజుల సంబరాలు



**ఉప్పల్, జూన్ 11 (జనంసాక్షి):** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 4399 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ శాంతినగర్ కాలనీలో బీజేపీ నాయకులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశాభివృద్ధి, సుపరిపాలన, ప్రజా సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన మోదీ పాలన విజయాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర సూచన మేరకు, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు భాజ జయరాం ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బల్వంత్ చారి, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, ఉపాధ్యక్షులు అంజి రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా, మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అమరేందర్, యువ మోర్చా అధ్యక్షుడు ఆడెపు రమేష్, గిరిజన మోర్చా అధ్యక్షుడు రాజు నాయక్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు శ్రీధర్ల జాన్, సోషల్ మీడియా కన్వీనర్ అభిరామ్, దళిత మోర్చా నాయకులు శివకుమార్, వినోద్, సిలివేరు సుదర్శన్, సతీష్, రామ్ నివాస్, రవితేజ, జస్ట్ బీర్ శేఖర్, యువ మోర్చా అధికార ప్రతినిధి వెంకట్ సాయి ముదిరాజ్, రాజేందర్‌తో పాటు మహిళా మోర్చా నాయకురాళ్లు నవత, జ్యోతి, శారద, కోమలత, విజేత, పూజ, మాధవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### ల్యాబ్ టెక్నీషియన్ పని తీరుపై అసంతృప్తి

### పూర్తి సహకారం అందిస్తాం : గ్రామ సర్పంచ్ కొలి వెంకటేశ్వర్



**ధారూర్ జున్ 11(జనంసాక్షి) :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కొలి వెంకటేశ్వర్ సూచించారు.మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన గురువారం నాడు సందర్శించారు.వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్యాధికారికి తెలిపారు.పరిసరాల అపరిశుభ్రంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డయేరియా, పైలేరియా, డెంగీ వ్యాధులు వస్తాయని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామంలో ప్రజలకు పరిశుభ్రత.సీజనల్ వ్యాధులపై అవగాహన గ్రామ పంచాయతీ.వైద్య సిబ్బంది కలసి గ్రామంలో ఇంటింటి సర్వే చేసి సర్వేలో జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను తెలుసుకుంటే బాగుంటుందని అయన అన్నారు.రక్త పరిక్షలు చేయడం లేదని తమ దృష్టికి వచ్చిందని సరిపడ్డ మందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో నలుగు ఉపా కేంద్రాలు ఉన్నాయని డాక్టర్ తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమంకు అంగనివాడి టీచర్లు సహకరించడం లేదని డాక్టర్ తెలుపగా గ్రామ సర్పంచ్ పల్స్ పోలియో కార్యక్రమంకు సహకరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ప్రాథమిక అర్యోగ్య కేంద్రం కు నూతనంగా వచ్చిన వైద్య సిబ్బందికి బోకే లు అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి.వర్డ్ మెంబర్ బేగారి రవీందర్.వైద్య సిబ్బంది ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా కుంభాభిషేక మహోత్సవం

### పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ప్రభుత్వ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి




**హైదరాబాద్, జూన్ 11 (జనంసాక్షి) :** శ్రీ పరాభవ నామ సంవత్సరం, అధిక జ్యేష్ఠ మాసం గురువారం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని వీసీ లాడ్జ్ ప్రాంగణంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, శాంతి హోమాలు, కుంభాభిషేక మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఇటీవల ఆలయంలో సంభవించిన అగ్ని ప్రమాదం అనంతరం దేవస్థాన శుద్ధి కార్యక్రమాలతో పాటు ఆలయ పునఃప్రతిష్ఠకు సంకేతంగా ప్రత్యేక శాంతి పూజలు, హోమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కుంభాభిషేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ప్రభుత్వ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ ఆలయ అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రధాన పూజా కార్యక్రమాల్లో గణపతి పూజ, గణపతి హోమం, పుణ్యాహవాచనం, మండపారాధన, సుదర్శన హోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహ శాంతి పూజలు, కుంభాభిషేకం విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడంతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల భక్తులు, సామాజిక ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై ఈ ఆధ్యాత్మిక మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



# మెరుగైన వైద్యం కోసం రూ.1లక్ష 50 వేల విలువైన ఎల్‌ఓసి అందజేత

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.. బాధితురాలికి ఎల్ ఓసి అందించిన సర్పంచ్ మేరిగ భారతమ్మ



**తలకొండపల్లి జూన్11(జనంసాక్షి) :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ,1 లక్ష 50 వేలు ఎల్‌ఓసి పత్రాన్ని గురువారం చౌదర్ పల్లి సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,లు స్థానిక నేతలతో కలిసి బాధితురాలు కాలే రుక్కమ్మ,కు అందజేశారు.ఈ సందర్భంగా తడిసిన ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు సీఎం సహాయనిధి ఎంతగానో తోడ్పాటు నిస్తుందని పేర్కొన్నారు. పేదలకు త్వరతగతిన చికిత్స అందించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రోత్సాహం మరువలేనిది అన్నారు.గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స చేయించుకునేందుకు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.త్వరితగతిన స్పందించి మెరుగైన వైద్యం కోసం ఎల్‌ఓసి,ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి,సహకరించిన తడిసిన ప్రదీప్ రెడ్డి,కి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాలే మహేష్,తడసిన చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బి.శ్రీనివాస్ రెడ్డి,కాలే కృష్ణయ్య,కాలె బసవలింగం,కాలే మల్లేష్,రాంపురం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప్పనమోని తిరుపతయ్య ముదిరాజ్



**తలకొండపల్లిజూన్11 (జనంసాక్షి)** : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఉప్పనమోని తిరుపతయ్య ముదిరాజ్ గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి(రాజు రెడ్డి) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉప్పనమోని తిరుపతయ్య ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఉప్పనమెని తిరుపతయ్య ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు పట్ల ఆకర్షితులై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు.పేద ప్రజలకు న్యాయం చేసే పాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదల కోసం సంక్షేమ పథకాల అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ముందుకు సాగుతుందని తెలిపా రు.తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా,శ్యాంసుందర్ రెడ్డి,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ లు నరేందర్,అవురుచింతల రమేష్,కడారి రామకృష్ణ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవంచ శ్రీనివాస్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,గోపాల్,మీసేవ మల్లేష్,రాజేందర్ నాయక్ తదితరులున్నారు.

# వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి మొక్కలు సిద్ధం చేయాలి

### మండల అభివృద్ధి అధికారి సంపత్ కుమార్



**బషీరాబాద్, జూన్ 11 (జనం సాక్షి);** వర్షాకాలం మొదలైంది కావున మండల పరిధిలోని అన్ని నర్సరీలలో నుంచి మొక్కలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి సంపత్ కుమార్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశపు మందిరంలో మండల అభివృద్ధి అధికారి సంపత్ కుమార్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శులతో, ఉపాధి హామీ టెక్నికల్ సహాయకులతో, ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడానికి సిద్ధం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దీనికోసం నర్సరీలలో నీటి వసతి ఎల్లప్పుడూ ఉండే విధంగా కృషి చేయాలన్నారు. నర్సరీలలో ఉన్న మొక్కలను సంరక్షిస్తూ, నూతన మొక్కల పెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెల్లడించారు.

# ఆరోగ్య చికిత్సకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా రూ.2.75 లక్షల ఆర్థిక సాయం అందజేత



**ఘట్కేసర్, జూన్ 11 (జనంసాక్షి) :** ఘట్కేసర్‌కు చెందిన జస్వంత్ ముదిరాజ్‌కు సీఎంఆర్ఎఫ్ కింద ఎల్ఓసీ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో చికిత్స పొందుతున్న జస్వంత్ ముదిరాజ్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రూ. 2,75,000 (రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) విలువైన ఎల్ఓసీని మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా జస్వంత్ ముదిరాజ్ తండ్రి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న మల్లారెడ్డి సహాయానికి తమ కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బిజిలి సదానందం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# షాద్‌నగర్ ఆర్టీసీ డిపోకు నూతన డీఎంగా ఎం. కరుణశ్రీ బాధ్యతలు స్వీకరణ

**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ షాద్‌నగర్ డిపో డీఎంగా పనిచేసిన ఉషా బదిలీపై జనగామ డిపోకు వెళ్లడంతో, షాద్‌నగర్ డిపోకు నూతన డిపో మేనేజర్‌గా ఎం. కరుణశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎం. కరుణశ్రీ గతంలో పరిగి, కామారెడ్డి, హైదరాబాద్-2 డిపోల్లో డీఎంగా విధులు నిర్వహించారు. అనుభవజ్ఞులైన ఆమె షాద్‌నగర్ డిపో అభివృద్ధికి కృషి చేస్తారని సిబ్బంది ఆకాంక్షించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిపో సిబ్బంది నూతన డీఎం కరుణశ్రీకు ఘన స్వాగతం పలికారు.

# మూసీ బఫర్ జోన్, ఎండోమెంట్ భూమిలో నిర్మాణాలపై తహసీల్దార్ నోటీసులు

**రాజేంద్రనగర్,జూన్11(జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా గాండిపేట మండలం మంచిరేవుల గ్రామంలోని మూసీ నది బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. గిర్దావర్ నివేదిక ఆధారంగా పరిశీలన జరపగా, సర్వే నంబర్లు 326, 327, 328, 329 పరిధిలో మూసీ నది నదీగర్భం, బఫర్ జోన్ ప్రాంతంలో నిర్మాణాలు కొనసాగుతున్నట్లు గుర్తించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 326 ప్రభుత్వ భూమి కాగా, సర్వే నంబర్ 327 శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన దేవాదాయ భూమిగా నమోదై ఉంది. ఈ భూములతో పాటు బఫర్ జోన్ పరిధిలో పాఠశాల భవనం నిర్మాణం చేపట్టినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. దీంతో తెలంగాణ చట్టం ప్రకారం నీరు, భూమి, చెట్ల చట్టం-2002 సెక్షన్ 23 ప్రకారం సంబంధిత వ్యక్తులు మదపాటి నాగేంద్రప్ప, మదపాటి విశ్వనాథంకు తహసీల్దార్ నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల్లోగా ఆక్రమణలు, నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించాలని, లేనిపక్షంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలతో పాటు నిర్మాణాల తొలగింపు చేపడతామని హెచ్చరించారు.

# కేపీఎంజీ భాగస్వామ్యంతో అనురాగ్ యూనివర్సిటీలో ప్రత్యేక ఎంబీఏ కోర్సు ప్రారంభం




**ఘట్కేసర్, జూన్ 11 ( జనం సాక్షి ):** విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రముఖ గ్లోబల్ ఫైనాన్షియల్ సంస్థ కేపీఎంజీ సహకారంతో వినూత్న ఎంబీఏ కోర్సును ప్రారంభిస్తున్నట్లు యూనివర్సిటీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కోర్సులో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, డిజిటల్ పేమెంట్స్, ఫిన్‌టెక్ రంగాల్లో జరుగుతున్న ఆధునిక మార్పులను దృష్టిలో ఉంచుకుని పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా ప్రత్యేక సిలబస్‌ను రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా కూడా అరుదుగా లభించే ఈ తరహా కోర్సు విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలను అందించనుందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన కేపీఎంజీతో భాగస్వామ్యం చేయడం గర్వకారణమని యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. డిజిటల్ ట్రాన్సాక్షన్స్, బ్యాంకింగ్ సర్వీసెస్ వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో పాటు పరిశ్రమ అనుభవం అందించేందుకు ఈ కోర్సును రూపొందించినట్లు వివరించారు. ఈ ఎంబీఏ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు, మార్కెట్‌లో మంచి గుర్తింపు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్, ఫైనాన్స్, ఫిన్‌టెక్ రంగాల్లో కెరీర్ నిర్మించాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# హేమాద్రి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



**కాప్రా (జనంసాక్షి) :** రాంపల్లి దాయరాలో ని వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని రాంపల్లి అంజిరెడ్డి ఆహ్వానం మేరకు గురువారం మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి హేమాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తో పాటు హాజరైన నాయకులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందాడి హనుమంతరెడ్డి , నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి , గోదుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ , మాజీ సర్పంచులు వెలుపుల శ్రీనివాస్ , గురుగుల ఆండాలు మల్లేశ్ , రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి , పురుషోత్తం రెడ్డి , గోక బాలస్వామి , కందాడి శివరాం రెడ్డి , చీర శేఖర్ , పంగ సంతోష్ ,పొట్ట పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ దరఖాస్తుల ప్రాసెసింగ్ ఫీజును తగ్గించాలి

### డివైఎఫ్ఐ నగర కార్యదర్శి జావీద్

**ముషీరాబాద్, జూన్ 11 (జనం సాక్షి):** ఉద్యోగ దరఖాస్తుల ప్రాసెసింగ్ ఫీజును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సి) రూ.200 నుంచి ?1000. పెంచిందని, అందువల్ల నిరుద్యోగులపై తీవ్రమైన భారం పడుతుందని, తక్షణమే టీజీపీఎస్సీ పెంచిన ఫీజులను తగ్గించాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి జావీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగ యువత గత చాలా కాలం నుండి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నారని, ఒక వైపున నోటిఫికేషన్లు లేకపోవడంతో అనేక ఖర్చులు పెట్టి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుని ఎదురుచూస్తున్న ఈ తరుణంలో టీజిపిఎస్సి వేసిన అరకోర నోటిఫికేషన్లకు 200 రూ.లు ఉన్న దరఖాస్తు ఫీజు రూ1000 కు పెంచడంతో నిరుద్యుగులపై తీవ్రమైన భారం పడుతుందాన్నారు టీజీపీఎస్సీ ఇటీవల ఆర్అండ్ బీ శాఖలో 222 ఏఈఈ (సివిల్ ), 49 ఏఈఈ ( ఎలక్ట్రిక ల్) పోస్టులు, కాలుష్య నియంత్రణ మండలి లో 19 అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, పాఠశాల విద్యాశాఖలో 24 డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ తరహా ఉద్యోగాలకు ఒకేసారి కాకుండా వేరువేరుగా నోటిఫికేషన్లు ఇవ్వడంతో అభ్యర్థులు ప్రతి దరఖాస్తుకు ఫీజులు చెల్లించాల్సి రావడంతో నిరుద్యోగ యువతపై భారం పడుతుందన్నారు. కావున టీజీపీఎస్సీ తక్షణమే పెంచిన ఫీజులను తగ్గించాలనీ డిమాండ్ చేశారు.



## కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో ఘనంగా మండల పూజా మహోత్సవాలు

**కాప్రా (జనంసాక్షి) :** కుషాయిగూడలోని శ్రీ కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో మండల పూజా మహోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భారీ హనుమాన్ విగ్రహ ఆవిష్కరణతో పాటు మూలవిరాట్ శ్రీ కార్యసిద్ధి హనుమాన్ స్వామి, శ్రీ మహా గణపతి స్వామి విగ్రహాల ప్రతిష్ఠకు 41 రోజులు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హంపి పీఠాధిపతి, పరమ పూజ్య శ్రీ జగద్గురువులు విద్యారణ్య భారతి స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు ఔషధీయ మహా అభిషేకం, అఖండ హోమం, ఆలయ సంప్రోక్షణ, భారీ హనుమాన్ విగ్రహ సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 159 దేవాలయాల ప్రతిష్ఠ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన బ్రహ్మశ్రీ శివ కార్తిక్ శాస్త్రి మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధికి 'ప్రణాళిక , కార్యక్రమం , నియంత్రణ ' అనే మూడు సూత్రాలు అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రణాళికతో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, కార్యక్రమాల ద్వారా ధార్మిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, నియంత్రణ ద్వారా ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ మూడు సూత్రాల సమన్వయంతో దేవాలయం సమాజానికి ఆదర్శంగా నిలిచి, భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం జగద్గురువులు భక్తులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు చల్లా ప్రభాకర్, యావపురం రవి, పనగట్ల చక్రపాణి గౌడ్, అనిల్ బాబు, రేగొండ వెంకటేశ్వర్లు, సీతారామ శర్మ, నాలచర్ల జనార్ధన్, దయానంద్, పిట్ల రాజు, చల్లా వెంకటేష్, యాదగిరి, బాల్ నరసింహ, శ్రీశైలం, లక్ష్మణ్, రాములు, సుభాష్, అనిల్, రాకేష్, భరత్, దత్తు పాల్గొన్నారు.

## ఉద్యోగానికి వెళ్లి తిరిగి రాని యువతి

### గాలింపు చేపట్టిన పోలీసులు



**పోచారం, జూన్ 11 (జనంసాక్షి) :** కీసర మండలం రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ఓ కుటుంబంలో యువతి అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు ప్రకారం, 20 ఏళ్ల యువతి గతంలో కోత్తపేటలో ప్రైవేట్ సంస్థలో పనిచేసి, ఇటీవల సికింద్రాబాద్‌లో మరో కంపెనీలో ఉద్యోగంలో చేరింది. ఆమె ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి సాయంత్రం 8 గంటలకు తిరిగి రావడం అలవాటుగా ఉంది. అయితే 10 జూన్ 2026న ఉదయం 9 గంటలకు విధులకు వెళ్లిన ఆమె ఆ రోజు రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేయగా మొబైల్ స్విచ్ ఆఫ్‌గా ఉండటంతో ఆందోళన చెందారు. వెంటనే బంధువులు, స్నేహితులు, పరిచయస్తుల వద్ద గాలించినా ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన సమయంలో ఆమె తెలుపు రంగు టాప్, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె సుమారు 5 అడుగుల 5 అంగుళాల ఎత్తు కలిగి, తెల్లటి వర్ణంలో ఉన్నట్లు వివరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

## సిఎంఆర్ఎఫ్ పేద ప్రజల ఆరోగ్యానికి కొండంత అండ

**బొంరాస్ పేట, జూన్ 11 (జనం సాక్షి):** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల ఆరోగ్యానికి కొండంత అండగా నిలుస్తుందని బోట్లవాని తండా మాజీ సర్పంచ్ మెగ్య నాయక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.1 లక్ష తాండాకు చెందిన రామావత్ శ్రీనుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజు,గోపాల్,దేశ్య, మాన్య పాల్గొన్నారు.




# సురక్షితమైన విధుల నిర్మాణంపై శిక్షణ సదస్సు



**శేరిలింగంపల్లి, జూన్ 11 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే వీధుల నిర్మాణంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండేలా శిక్షణా సదస్సును గురువారం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన 'క్రియేటివ్ సేఫర్ స్ట్రీట్ ఫర్ ఆల్ ఇన్ సైబరాబాద్' పేరుతో చేపట్టిన ఈ శిక్షణ సదస్సు కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ బాస్ డాక్టర్ ఎం రమేష్ తోకలిసి సీఎం సి కమిషనర్ సృజన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే ప్రజా కేంద్రీయత వీధుల అభివృద్ధిపై చర్చించేందుకు ఈ శిక్షణా సదస్సు ఒక వేదికగా నిలిచిందన్నారు. పట్టణ ప్రణాళికా నిపుణులు, ఇంజనీర్లు, పౌర పాలన విభాగం అధికారులు, ట్రాఫిక్ నిర్వహణ సంస్థల ప్రతినిధులు సైతం ఈ సదస్సులో పాల్గొని వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకోవడం జరిగింది. ఈ శిక్షణ సదస్సులో ప్రధానంగా సురక్షిత వీధుల రూపకల్పన, పాదచారుల మౌలిక సదుపాయాలు, జంక్షన్ల అభివృద్ధి, వేగ నియంత్రణ చర్యలు మరియు అందరికీ అందుబాటులో ఉండే అనుకూలమైన రవాణా సౌకర్యాల కల్పన వంటి అంశాలపై క్రియాశీల చర్చలను నిర్వహించడం విశేషం. పాదచారులు, సైకిళ్ల వినియోగదారులు, ప్రయాణికులు, రహదారి వినియోగదారుల భద్రతను మెరుగుపరచడానికి అనుసరించాల్సిన అత్యుత్తమ వ్యూహాలను మరియు విధానాలను ఆచరణాత్మక పరిష్కారాలనుసైతం ఆయా నిపుణులు ఈ సందర్భంగా తెలియజేశారు. దీంతోపాటు పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ పరిష్కారాలు, ట్రాఫిక్ నిర్వహణ మరియు అమలు విధివిధానాలు, అమలు చేయు చర్యల సమన్వయంతో సురక్షితమైన, సమర్థవంతమైన రవాణా వ్యవస్థను అభివృద్ధి పరచాల్సిన అవసరాన్ని ఈ శిక్షణ సదస్సు నొక్కి చెప్పడం గమనార్హం. ఇందులో భాగంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు, సదస్తులు సంస్థ గత సామర్థ్యాన్ని పెంపొందించడంలో, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడంలో కీలకపాత్రను పోషిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి

### సీఎంసీ కమిషనర్ పిలుపు



**శేరిలింగంపల్లి, జూన్ 11 (జనంసాక్షి) :** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వీధి, కాలనీసహా పరిసర ప్రాంతాలను ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన పేర్కొన్నారు. ఈ మేరకు ఆంజనేయ నగర్ పరిధిలోని ఆయా ప్రాంతాలను, వీధులను జోనల్ కమిషనర్ తో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ లను సీఎం సి కమిషనర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఇందులో భాగంగా ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన జివిపి ని పరిశీలిస్తున్న క్రమంలో ఆమె స్థానికులతో కలిసి మాట్లాడారు. తమతమ పరిసరాలను ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా రోగాల నుండి దూరంగా ఉండేందుకు మంచి అవకాశం లభిస్తుందన్నారు. వల్నరబుల్ పాయింట్ సమీపంలో అక్రమంగా చెత్త వేయడాన్ని నిరోధించడానికి, ఈ క్రమంలో బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్మూలనను ప్రోత్సహించడానికి స్థానికులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా సిసి టివి ని ఏర్పాటు చేయడం, పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ ను కూడా ఏర్పాటు చేయడాన్ని కమిషనర్ సృజన ప్రత్యేకంగా అభినందించారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని అవకాశమున్న ప్రతి ఒక్కరు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, జివిపి లను సాధ్యమైనంత త్వరగా నిర్మూలించడం ద్వారా పరిసరాలు తద్వారా ప్రాంతాలను పూర్తి పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ఒక గొప్ప అవకాశం లభిస్తుందని కమిషనర్ వివరించారు. ఖాళీ స్థలాలలో చెత్త వేయడానికి ప్రయత్నించే వారిని అడ్డుకోవడంతోపాటు ఆయా ప్రాంతాలలో ఖాళీ స్థలాలను కలిగి ఉన్న యజమానులను



ప్రేరేపించి వారిచేత సదరు ఖాళీ ప్రదేశాలకు ఫెన్సింగ్ ను ఏర్పాటు చేసుకునేలా, ఇతర భద్రతా పద్ధతులను పాటించేలా చూడాలని కోరారు. ఉదాసీన్ ల్యాండ్ ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్ అక్కడ జరుగుతున్న భవన నిర్మాణ వ్యర్థపదార్థాల సెగ్రికేషన్ పరిశీలించి స్థానికంగా ఎదురయ్యే సమస్యలను సైతం అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు ఇలాంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె ఆదేశించారు. సంపూర్ణ అపార్ట్మెంట్స్ ప్రాంతాన్ని సందర్శించి అపార్ట్మెంట్ పరిధిలో గ్రీన్ లీఫ్ కంపోస్టింగ్ కార్యక్రమాన్ని పరిశీలించి అపార్ట్మెంట్ వాసులను ప్రత్యేకంగా అభినందించారు. సమాజ స్థాయిలో సుస్థిర వ్యర్థాలను, వాటి నిర్వహణను కొనసాగిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్న కాలనీ సంక్షేమ సంఘం కృషిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎంసి అధికారులు, శేరిలింగంపల్లి జోనల్ అధికారులు, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

### బీజేపీ నాయకుల డిమాండ్



**రాజేంద్రనగర్,జూన్11(జనం సాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని భాజపా అధికారులను కోరారు. ఈ సందర్భంగా బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ, పాఠశాలకు ప్రహరి గోడ లేకపోవడంతో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఎన్నోసార్లు ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ పాఠశాలను సందర్శించినప్పటికీ అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. పాఠశాలలో మంచినీటి సమస్య, తరగతి గదుల్లో విద్యార్థులకు సరిపడా బల్లలు లేకపోవడం, మరుగుదొడ్ల సదుపాయాలు సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల భద్రత, విద్యా వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా నాయకుడు విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

# ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్‌లో సర్ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ శిబిరం



**శామీర్‌పేట్, జూన్ (జనంసాక్షి ) :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ (SIR) కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్ల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు.మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా శిబిరంలో రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్,టీపీసీసీ ట్రైనర్ బసవరాజు శ్రీనివాస్,టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు గజ్జెల కాంత్,సమీర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిడీపల్లి వేణుగోపాల్ రెడ్డి,వేముల మహేష్ గౌడ్, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష్ కృష్ణారెడ్డి,మాజీ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్,శాంతి కోటేశ్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బసవరాజు శ్రీనివాస్, తోటకూర వజ్రేష్ యాదవ్ లు మాట్లాడుతూ..ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యానికి ఓటరే కేంద్రబిందువని,ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసు కోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు.శిక్షణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్లకు ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు నమోదు ప్రక్రియ,కొత్త ఓటర్ల చేర్పు,18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువతను ఓటర్ల జాబితాలో నమోదు చేయడం,పేరు మరియు చిరునామా మార్పులు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల సవరణ, ఓటరు జాబితా పరిశీలన వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 602 బూత్‌లకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు. వీరితో పాటు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేత

- శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా
- గత 15ఏళ్ల పాలనలో ఆగమైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పెద్దఅంబర్‌పేట్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 11(జనం సాక్షి ):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పెద్ద అంబర్పేట్ తార కన్వెన్షన్ హాల్లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండున్నరేళ్లలో దాదాపు 3వేల కోట్ల రూపాయలు నియోజకవర్గానికి తెచ్చామని, రానున్న రోజుల్లో కనీవినీ ఎరుగని రీతిలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు, గత 15ఏళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఆగం చేశారని ఆరోపించారు, రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్ పేట్ లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు, తుర్కయంజాల్ జోన్ కు చెందిన 153మందికి, పెద్ద అంబర్ పేట్ లో 140మందికి, అబ్దుల్లాపూర్ మెట్ మండలానికి చెందిన 107 మందికి ఈ చెక్కులు మంజూరయ్యాయి, మొత్తం 400మంది లబ్ధిదారులకు 4కోట్ల 46వేల 400 రూపాయల విలువ చేసే చెక్కులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి పంపిణీ చేశారు, మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణలో పేదలకు పంచాల్సిన సంపదను ఒకే కుటుంబం దోచుకోవటంతోనే నేడు ఆర్థిక కష్టాలు తలెత్తాయని ఆయన ఆరోపించారు, కష్టాలు ఉన్నప్పటికీ అభివృద్ధి-సంక్షేమం విషయంలో సమతూకం పాటిస్తూ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిస్తోందని చెప్పారు, గతంలో మంత్రులకు సైతం సీఎం అందుబాటులో ఉండేవారు కాదన్న మల్ రెడ్డి,ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రజాసమస్యలపై ఒక్క ఫోన్ కాలం దూరంలో ఉంటారని చెప్పారు, ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటున్న పార్టీకే ఫ్యూచర్ లేదని చెప్పారు, రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన ఆయన తాము చేసే అభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీడీవో, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు

**నిజాంపేట్ జూన్ 11( జనం సాక్షి) :** కుత్బుల్లపూర్ నియోజకవర్గం టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పుట్టినరోజు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని, నర్సారెడ్డి భూపతి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొడంగల్ వ్యవసాయ కార్యాలయంలో కందుల పంపిణీ



**కొడంగల్, జూన్ 11 (జనంసాక్షి) :** రైతులు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకుని పంటల దిగుబడిని పెంచుకోవాలని కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ సూచించారు. గురువారం కొడంగల్ వ్యవసాయ కార్యాలయంలో రైతులకు కందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ ,పిఏసిఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, ఎడీఏ శంకర్ రాథోడ్,ఎస్ఐ సత్య నారాయణ,ఏవో శ్రీలత,ఎఈవో లు రాజు,దేవేందర్,కాంగ్రెస్ నాయకులు తర్య నాయక్, సంతోష్,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి

**చేవెళ్ల, జూన్ (జనంసాక్షి)** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఇబ్రహీంపల్లిలో ఫైండ్ల గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ





విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని 150 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. శిబిరంలో రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, కంటి మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యమే తమకు ముఖ్యమని, కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శబిరాల సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, వైద్యులు పాల్గొన్నారు.

## ఓయూ ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా కుంభాభిషేక మహోత్సవం

**సికింద్రాబాద్(జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని వీసీ లాడ్జ్ బస్తీ ప్రాంగణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో కుంభాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదం అనంతరం దేవాలయాన్ని శుద్ధి చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ఆలయ పునఃప్రతిష్ఠకు సంకేతంగా ప్రత్యేక శాంతి పూజలు, హోమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కుంభాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ప్రభుత్వ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ ఆలయ అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మోతె శోభన్ రెడ్డి తెలిపారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టి.చిన్న, బి.ప్రభాకర్, అరుణ్, సుమన్, యోగేష్, ప్రవీణ్, రాకేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడ్యుకేషన్ హబ్ జిల్లా విద్యా రంగ అభివృద్ధికి కీలకం

**కొడంగల్, జూన్ 11(జనం సాక్షి):** కొడంగల్ నియోజకవర్గం హకీంపేట్ నందు చేపడుతున్న వివిధ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారము దుద్యాల మండలం హకీంపేట్ లో చేపడుతున్న ఎడ్యుకేషన్ హబ్ లో ప్రతి ఒక సైట్ ను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, కళాశాల లు, ఫిజియోథెరఫీ, వెటర్నరీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం గా జరగాలని, నిర్మాణ పనులన్నీ యు నాణ్యతో ఉండాలని,ప్రతి వారం నిర్ధారించిన లక్ష్యం మేరకు పనుల పురోగతి ఉండాలన్నారు. ప్రతి సైట్ కు సంబందించిన ప్లాన్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

ఎడ్యుకేషన్ హబ్ జిల్లా విద్యా రంగ అభివృద్ధికి కీలకంగా మారనుం దని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. అనంతరం కొడంగల్ మున్సిపల్ పరిధిలో కొనసాగు తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.

మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పను లు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను చేపట్టాలని అధికారులకు తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కోడంగల్ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, ఇంజనీరింగ్ అధికారులు ,సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రజలకు అత్యవసర సేవలను మరింత చేరువ చేస్తాం

**రంగారెడ్డి జిల్లా అధికారి షేక్ జాన్ షాహిద్**

యాచారం సీహెచ్‌సీలో 108, 102, 1962 వాహనాల ఆకస్మిక తనిఖీ సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

యాచారం, జూన్ 11(జనం సాక్షి )తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జీవీకే ఈఎంఆర్ఐ 108 అత్యవసర సేవలు, 102 అమ్మఒడి మరియు 1962 పశు సంచార వాహన సేవలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని రంగారెడ్డి జిల్లా అధికారి షేక్ జాన్ షాహిద్ తెలిపారు. గురువారం యాచారం పరిధిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన జిల్లా మేనేజర్లు రాజబాబు, శ్రీహరితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న అత్యవసర సేవా వాహనాలను, వాటిలోని వైద్య పరికరాలను రికార్డులను వారు నిశితంగా పరిశీలించారు.అనంతరం షేక్ జాన్ షాహిద్ మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 32 సంఖ్యలో 108 అంబులెన్సులు, 10 అమ్మఒడి 102 వాహనాలు, మరియు 4 పశు సంచార 1962 వాహనాలు ప్రజలకు నిరంతరా యంగా ఉచిత సేవలు అందిస్తున్నాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మాతా శిశు మరణాలను పూర్తిగా తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని, ఇందులో ఆశా వర్కర్లు అత్యంత కీలక పాత్ర పోషించా లని ఆయన పిలుపునిచ్చారు.ఎక్కడైనా ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు సిబ్బంది క్షణాల్లో స్పందించి ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆదుకోవాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూనే, ప్రస్తుత సిబ్బంది చూపిస్తున్న పనితీరు మరియు సేవాతత్పరత అభినందనీ యమని కొనియాడారు. ప్రజలందరూ ఈ ఉచిత అత్యవసర వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బిజెపికి షాక్.. కాంగ్రెస్‌లో చేరిన ధర్మన్నగూడ సర్పంచ్

**యాచారం, జూన్ 11(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సర్పంచ్ పందుగ పద్మవతి బాల్ రాజ్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం తొర్రూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేస్తున్న నిరంతర అభివృద్ధి పనులను చూసే తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ధర్మన్నగూడ గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఎ-బ్లాక్ అధ్యక్షులు పాండు రంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కు నరసింహ, గడ్డమల్లయ్యగూడ గ్రామ



సర్పంచ్ అచ్చన మంగ జంగయ్య, మాజీ ఎంపీటీసీ మస్కు ఈశ్వర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, చింతుళ్ళ సీనియర్ నాయకులు కంకర్ల కృష్ణయ్య, రాజయ్య, ధర్మన్నగూడ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమాండ్ల సురేష్, ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల శివ, సీనియర్ నాయకులు సోమ అంజయ్య, బండ మల్లేష్, అనుమండ్ల కృష్ణ, బండ చెన్నయ్య, బుర్రి జంగయ్య, చీమల జంగయ్య, బండ పెద్ద మల్లయ్య, గౌర కొమురయ్య, అచ్చన శ్రీశైలం, మండల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- **పెద్దేముల్ జడ్.పి.హెచ్.ఎస్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి**

**పెద్దేముల్ జూన్ 11(జనంసాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం గోపాల్ పూర్ గ్రామంలో బడిబాట నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పెద్దేముల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ద్యావరి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. గోపాలపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయుడు ధనుంజయ్ సింధే నుంచి సేకరించారు. తల్లిదండ్రులతో మాట్లాడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, కంప్యూటర్ శిక్షణ, స్టూడెంట్ కిట్స్, స్కాలర్షిప్స్ అందిస్తోందని తెలిపారు. ఈ




ఏడాది నుంచి అల్పాహారం కూడా అందిస్తామని చెప్పారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గోపాలపూర్ యుపిఎస్ ప్రధానోపాధ్యాయుడు ధనుంజయ్ సింధే, జడ్పీహెచ్ఎస్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు,జయశ్రీ, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనగర్, శాంతినగర్‌లో రూ.1.35 కోట్ల

# అభివృద్ధి పనులు

రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించిన ఆమె, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేసి కాలనీవాసులు ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు. వర్షపు నీరు నిల్వ ఉండడం, డ్రైనేజీ వ్యవస్థ లోపాల వల్ల ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ పనులు పూర్తయితే ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

డ్రైనేజీ పనులు ముగిసిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం కూడా వేగంగా చేపట్టి పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం మా బాధ్యత. సత్యనగర్, శాంతినగర్ కాలనీలను అన్ని మౌలిక వసతులతో కూడిన ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్రజలు కోరిన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేస్తాం" అని ఆమె మాట్లాడారు.

అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత కాలనీల్లో పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు రాకపోకలు సులభతరం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో మురుగునీటి, బురద సమస్యలు తగ్గి మెరుగైన జీవన వాతావరణం ఏర్పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. విజయ్ కుమార్, కె. సతీష్ ముధిరాజ్, ఎ. శివకుమార్, పి. సంజీవ రెడ్డి, యు. రాజు గుప్తా, సీనియర్ సత్యనారాయణ, నరేష్ చారి, బి. రాజు, జె. భాను, కరుణాకర్ రాజు, రమణ, ఎం. విజయ్ కుమార్, ఎం. సురేష్, సత్యనారాయణ, ఏక స్వామి, లక్ష్మి, శివపార్వతి, శిరీష, వాణి, ఎ. లక్ష్మి, లత, సరోజిని, సుజాత, పద్మ పాల్గొన్నారు.

## పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత

చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్‌పిసిఇ ఓ సుధీర్, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, విక్రమ్ సింహ రెడ్డి, బలరాం నాయక్, మల్లేష్, రాకేష్ రెడ్డి,ఇంజనీరింగ్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హిల్ కాలనీ అభివృద్ధికి.....

**హయత్ నగర్, జూన్ 11 (జనం సాక్షి) :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హిల్ కాలనీ నివాసుల ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ఇటీవల పూర్తయిన సీసీ రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. హిల్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, హిల్ కాలనీ గ్రౌండ్, పార్క్ అభివృద్ధి అంశాలను గతంలో కాలనీ ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించిన వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అతి తక్కువ సమయంలోనే సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు చిన్నారుల కోసం గ్రౌండ్, పార్క్ అభివృద్ధి పనులను పూర్తి చేయించడంలో కీలక పాత్ర పోషించారు.

సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన సందర్భంగా హిల్ కాలనీ నివాసులందరూ కలిసి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి, కాలనీ అభివృద్ధికి అందించిన సహకారం, సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సంబంధించిన మరిన్ని అంశాలపై కూడా కాలనీ ప్రజలు ఆయనతో చర్చించారు. రాబోయే రోజుల్లో కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, గ్రౌండ్, కమ్యూనిటీ హాల్ మరింత అభివృద్ధి వంటి పనులకు తన వంతు సహకారం అందిస్తానని వెంకటేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు రఘుపతి రెడ్డి, మంగు జీవన్, సూర్తి నర్సింగ్ రావు, వినోద్ సుర్తి, విశ్వనాథ్ జాదవ్, కిరణ్ గౌడ్, చంటి, మధుకర్, సత్యనారాయణ, శ్రీనివాస్, చక్రవర్తి, అంజద్, పాండు, బాలు, సంతోష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను అరికట్టడంలో పోలీసుల అలసత్వం విడనాడాలి

**పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ**

**హయత్ నగర్, జూన్ 11 (జనం సాక్షి) :** ఖమ్మం జిల్లా కేంద్రంలో రాపర్తి నగర్ లో 12 ఏళ్ల బాలికపై అదే భవనంలో నివసిస్తున్న మహమ్మద్ గౌస్ అనే వ్యక్తి అత్యాచారం చేసి, విషయం బయట పడుతుందని భవనం మీద నుండి విసిరేసిన సంఘటన, తీవ్రగాయాలతో, ప్రాణా పాయ స్థితిలో చికిత్స పొందుతున్న బాలిక ఉదంతం రాష్ట్రంలో రోజు రోజుకు తీవ్రమవుతున్న బాలికలపై, మహిళలపై హింస ఆందోళన కలిగిస్తుందని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఒకవైపు ఉన్నత న్యాయ స్థానాల తీర్పులు, గృహహింస, 498 ఎలకు వ్యతిరేకంగా ఆయా కేసులను కల్పిత, ఫేక్ కేసులని నీరుగారుస్తు నిందితులు తప్పించుకునే మార్గాలకు, లొసుగులకు దారులు తెరుస్తున్నాయి. మరొకవైపు అనుమానం, వివాహేతర సంబంధాలు, అప్పులు, ఆర్థిక కారణాలు, తాగుడు, మాదకద్రవ్యాల వంటి వ్యసనాల కారణంగా భార్యాభర్తల మధ్య ఘర్షణలు హత్యలకు, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గత పది రోజుల్లో వెలుగులోకి వచ్చిన మల్కాజిగిరిలో అరుణ్ కుమార్ భార్య నిసారాణిని పక్కా ప్రణాళికతో తుపాకితో కాల్చి చంపిన సంఘటన, బొల్లారంలో అనిల్ కుమార్ అనే వ్యక్తి సుపారి గ్యాంగ్ తో భార్యను హత్య చేయించిన ఘటన కుటుంబాలలో పెచ్చు పెరుగుతున్న హింసకు, శిక్షల పట్ల నిందితులకు భయం లేకపోవడం మొత్తం సమాజంలో నిత్య కృత్యమవుతున్న నేరాల పట్ల ఉదాసీన వైఖరి తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నదని పిఓడబ్ల్యు రాష్ట్ర కమిటీ విచారాన్ని వ్యక్తపరిచింది. నేరాలను అరికట్టడంలో పోలీసుల అలసత్వం విడనాడి, నిందితులను అదుపు లోకి తీసుకొని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంబంధిత ప్రభుత్వాధికారులంతా అప్రమత్తంగా ఉంటూ, మహిళలపై జరుగుతున్న నేరాలను నిలువరించడానికి పకడ్బందీ ప్రణాళికలను రూపొందించి, అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం తరపున విజ్ఞప్తి చేశారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్ రెడ్డి



**పెద్దేముల్, జూన్ 11(జనం సాక్షి):** క్రీడల్లో గెలుపోటములు సహజమని,తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్ రెడ్డి అన్నారు, గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ గ్రౌండ్లో రెండు రోజులుగా ది మాస్టర్ మైండ్ స్కూల్ తాండూర్ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం వారి సౌజన్యంతో పెద్దేముల్ ప్రీమియర్ లింక్ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు.గురువారం ఫైనల్ మ్యాచ్ పెద్దేముల్ డేర్ డెవిల్స్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసి 99 పరుగులు చేయగా రన్నర్ గా నిలిచిన పెద్దేముల్ స్ట్రైకర్స్, 75 పరుగులు చేశారు.వారి మధ్యలో హటరీరాహోరిగా సాగిన ఈమ్యాచ్ లో 25 పరుగులు ఓటమిపాలైన పెద్దేముల్ స్ట్రైకర్స్, అనంతరం గెలిచిన పెద్దేముల్ డేర్ డెవిల్స్, టీంకు ట్రోఫీ తో పాటు 5000 రూపాయలు అందించడం జరిగింది. అలాగే రన్నర్ పెద్దేముల్ స్ట్రైకర్స్ టీంకు,3000 మరియు ట్రోఫీ అందించరు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు గ్రామాలలో యువత నైపుణ్యాన్ని గుర్తించడానికి,టోర్నమెంట్ నిర్వహిచమన్నారు. యువకులు క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. క్రీడలు ఆడుతూ ఉంటే వారి మేధస్సు దేహదారుఢ్యం దృఢంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రువారు, తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్ ఉప్పరి మల్లేశం స్వరూప,తాండూర్ ది మాస్టర్ మైండ్ స్కూల్ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం,పెద్దేముల్ సర్పంచ్ డివై నర్సిములు, ఉప సర్పంచ్ డివై ప్రసాద్,వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ,ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి. టిపిసిసి మైనార్టీ కన్వీనర్ రియాజ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్. మండల తాసిల్దార్ వెంకటేశ్వర ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు,ఆర్ ఐ చంద్రశేఖర్, ఉప్పరి రవీందర్, టోర్నమెంట్ నిర్వాహకులు, పాండు,గౌస్, యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 13న అంబేద్కర్ విగ్రవిష్కరణ విజయవంతం చేద్దాం

- **అంబేద్కర్, దళిత సంఘాల మండల కన్వీనర్ తుప్పలి అశోక్ కుమార్**



**కుల్కచర్ల, జూన్ 11 (జనం సాక్షి) :** పుడూరు మండల పరిధిలోని మాటు గూడెం గ్రామంలో ఈనెల 13న భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని అంబేద్కర్, దళిత సంఘాల మండల కన్వీనర్ తుప్పలి అశోక్ కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరివాడని, అన్ని కులాలు, మతాల వాళ్ళు అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని కొనియాడారు.ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వర్వాళ్ళ అంజీలయ్య, ఉప సర్పంచ్ తలారి విజయకుమార్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, దళిత సంఘాల నాయకులు శివని పెంటయ్య, మంచమోని శ్రీనివాస్, గణపురం రాములు, వై రాములు, జె వెంకటయ్య, నాగని బిచ్చయ్య, తుప్పలి మల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మొగులేష్, మొగులయ్య, దొమ్మ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

## మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్



**కొడంగల్, జూన్ 11(జనం సాక్షి) :** దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండి రాణిస్తూ, ప్రభుత్వం మరియు చట్టం కల్పించిన హక్కులను పూర్తిగా వినియోగించుకోవాలని కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ అన్నారు.గురువారం కొడంగల్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎస్ బి ఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (=ాజు×), చిలుకూరు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన 30 మంది దివ్యాంగులకు నిర్వహించిన 6 రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా దివ్యాంగులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని సొంతంగా వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మనోధైర్యం, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని, దివ్యాంగులు ఎవరికీ తక్కువ కాదని మనో ధైర్యం తెలియజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్,మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ శివ కుమార్ గుప్తా,ఎస్ఐ సత్యనారాయణ,ఏపిఎంగోపాల్, ఆర్ఎస్ఈ టీఐ శిక్షకుడు చిలుకూరు ఆదిత్య,వికలాంగుల సమాఖ్య కొడంగల్ సెర్ప్ ఎన్ హెచ్ సి, సీసీ మోనమ్మ,కమిట్ మెంట్ కోస్గి దస్తప్ప,వివిధ గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఫాగింగ్.. అల్వాల్‌కు అత్యాధునిక వాహనాలు

**అల్వాల్, జూన్ 11 (జనంసాక్షి):** సర్కిల్ పరిధిలో దోమల నిర్మూలనకు జీహెచ్ఎంసీ చర్యలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి మంజూరైన అత్యాధునిక భారీ ఫాగింగ్ వాహనాలను గురువారం అల్వాల్ సర్కిల్‌కు అందుబాటులోకి తీసుకువచ్చారు. అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ఈ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా అన్ని డివిజన్లలో దోమల ఉధృతిని అరికట్టేందుకు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అత్యాధునిక ఫాగింగ్ యంత్రాల ద్వారా అంతర్గత రహదారులు, నివాస కాలనీలు, నాలాల పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణలో ప్రజల సహకారం కూడా అవసరమని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వార్డు ఎంటమాలజీ సూపర్వైజర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# బస్వాపూర్‌లో గ్రామసభ నిర్వహణ

**బంట్వారం జూన్ (11 జనం సాక్షి) :** బంట్వారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై ఇందులో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నంది వనపర్తిలో ఉచిత టీబీ ముక్త్ భారత్ వైద్య శిబిరం



**యాచారం, జూన్ 11(జనం సాక్షి) :** యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో "ఉచిత టీబీ ముక్త్ భారత్" వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి సునీల్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇలాంటి ఉచిత శిబిరాలను నిర్వహిస్తోందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీబీ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.వైద్యాధికారిణి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు, ఉచితంగా డిజిటల్ ఎక్స్‌రేలు తీశారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి, వారికి అవసరమైన మందులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ వరం లాంటిది

## వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్ పేట, జూన్ 11 (జనం సాక్షి):** పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ వరం లాంటిదని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో 35 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.35,04,060 విలువచేసే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ జయకృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్,అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరమణ కాలనీలో డ్రైనేజీలను శుభ్రపరచి ముందస్తు చర్యలు తీసుకోండి



**హయత్ నగర్, జూన్ 11 (జనం సాక్షి)** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ రోడ్ నెం. 12 కాలనీ వాసులు బి.ఆర్.ఎస్ డివిజన్ అధ్యక్షులు చింతల రవి కుమార్ ను కలిసి తమ సమస్యను వివరించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో క్రిస్టియన్ కాలనీ, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు మొత్తం రోడ్ నెం. 12 మీదుగా ప్రవహించే అవకాశం ఉండటంతో డ్రైనేజీలు పొంగిపొర్లి కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని, డ్రైనేజీలను శుభ్రపరచి అవసరమైన పనులు చేపట్టాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు చింతల రవి కుమార్ రోడ్ నెం. 12 ప్రాంతాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్య తీవ్రతను పరిశీలించి, దీనిని సంబంధిత అధికారుల దృష్టికి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వర్షాకాలానికి ముందే తగిన చర్యలు చేపట్టి, కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.